


# మనసు-మమత

కొధ సరోజారాణి

తనకోసంఎవరోవిజిటరువచ్చారనిప్యూను రంగయ్య చెప్పగనే, త్వరగా క్లాస్ ముగించి, "తనకోసం యీ సమయంలో వచ్చిందెవరబ్బా" అనుకుంటూ, తన కాళ్లని విజిటర్స్ రూములో పెట్టిన లెక్చరర్ మాలతి, గెడ్డం మీద చేయి ఆన్చి, శూన్యంలోకి చూస్తూ ఏదో ఆలోచిస్తూ కూర్చున్న వ్యక్తిని చూచి "ఇది నిజమా" అని ఒక్క క్షణం ఆశ్చర్యపోయింది. నాలుగేళ్ల క్రితం, తన హృదయంలో ప్రేమజ్యోతి వెలిగించి, ఒక విశిష్ట స్థానాన్ని అలంకరించి, ఎన్నో ఆశలూ, మధురానుభూతులూ కల్పించి, చివరకు అన్నీ కూకటి వ్రేళ్లతో సహా పెకిలించి, జ్ఞాపకాలు మాత్రమే యీ గుండెలో మిగిల్చిపోయిన వ్యక్తి, యినేళ్లకి తనను వెదుక్కుంటూ రావడం చాలా వింతగా వుందామెకు. తన ప్రేమ మూర్తికి యినాళ్ల తరువాత చూసానన్న సంతోషం కంటె, అతను తనకు చేసిన అన్యాయం జ్ఞాపకం రాగానే, తన హృదయాన్నెవరో పిండిచేసినట్టయి, తెలియని కసి వచ్చి తిష్ట వేసింది - మాలతి హృదయంలో ....

మాలతి వచ్చిన అలికిడికి, రఘు యిటు తిరిగి, మాలతినిచూచి, స్నేహ పూర్వకంగా చిరునవ్వు నవ్వాడు. ఆదినాలో హాయి గొలిపే ఆ నవ్వునే ఎంతో యిష్టపడే దామె. కాని యిప్పుడు పుండే హృదయంపై కారం చల్లినట్టు ఫీలయ్యిం దామె. అయినా తన భావాలను మొహంలో కన్పించనీయక, ప్రతిగా నవ్వి, ఏమిటిలా వచ్చారు' అంది పలకరింపుగా.

"కొంచెం బయటికి అలా వస్తావా? నీతో మాట్లాడాలి" అన్నాడు రఘు. ఆమె కళ్ళల్లోకి చూస్తూ.

"ఎందుకో" అని కొంచెం సేపు తర్జన భర్జనలతో ఊగింది - మాలతి హృదయం. అయినావెళ్తేఏం బోయిందనితలచి,యిప్పుడే వస్తానని చెప్పి, కాలేజీ వదలడానికింకా గంట టైమున్నా, పర్మిషన్ తీసుకు వచ్చి, అతని వెంట నడచిం దామె. యింకా సేపట్లో వా రిద్దరూ ఎక్కిన యింపాలా కారు నెహ్రూ పార్కు ముందు ఆగింది.

* * *

సందడి లేని ఓ ప్రాంతంలో వా రిద్దరూ ఓ బెంచి మీద కూర్చున్న మీదట .... "నీ అడ్రన్ నా కెలా తెలిసిందనా - ఆశ్చర్యపోతున్నావ్? ఆ మధ్య గిరి కన్పించి, నీవిక్కడ వున్నట్టూ, యింకా బ్రహ్మచర్యానికి కట్టుబడి వున్నట్టూ చెప్పాడు" అంటూ నవ్వాడు రఘు.

"నిన్ను చాలాఅన్యాయంచేసాను మాలా. మా నాన్న మాటకు కట్టుబడి రాధతో పెళ్ళికి అంగీకరించాను. కాని నిజం చెప్పాలంటే, నేను సుఖపడడం కాదు మాలా! రాధ ఒట్టి జబ్బుమనిషి, మంచం మీంచి అసలు లేవనే లేవదు. ఎప్పుడూ డాక్టర్లు మందులుతోనే కాలం గడచిపోతున్నది. చేతిలో పెద ఉద్యోగం, పిలువగానే పలికే నౌకర్లు, కావలసినంత డబ్బు.... ఓహ్! ఇదేనా జీవితం.... కాదు యింకేదో ఉంది....అదే నాకుకావాలి... అందుకే రాధకి "డైవర్స్" యిచ్చేద్దామనుకుంటున్నాను.

"ఇచ్చేసి" మధ్యలో అడ్డు తగిలిందామె

కొన్ని క్షణాలు అలాగే మాలతి కళ్ళల్లోతుగా చూస్తూ "ఒకనాడు తెలివి తక్కువగా జారవిడుచుకున్న అమూల్య రత్నాన్ని తిరిగి స్వంతం చేసుకోవాలని....నీ కభ్యంతరం లేకపోతే...."

"లేకపోతే" అర్థం కానట్టు చూసింది.

"నిన్ను తిరిగి పెళ్ళి చేసుకుంటాను. యీ మాటే వినాల్సివస్తుందని ముందే తెలిసిన మాలతి హృదయం పులకించనూ లేదు వేగముగా స్పందించనూలేదు. పైగా చిన్నగ నవ్వుకుందామె. పరిసరాలన్నీ పలచటి చీకటి తెరలు పరచుకొనడంచూసి "ఇకవెళ్తారఘూ చీకటి పడబోతోంది. రేపు యిక్కడే కలుసకుందాం - తిరిగి." అని లేచి చీర కుచ్చిళ్ళు సర్దుకుంది.

"మీ యింటి దగ్గరకి డ్రాప్ చేస్తా"నన్న రఘు ఆహ్వానాన్ని "ఫర్వాలేదు .... నడిచి వెళ్ళగలను" అని సున్నితంగా తిరస్కరించి యింటి మొఖం పట్టిందామె.

'మాలతి తనది' అనే నిశ్చయంతో కారు వైపు నడిచాడు రఘు.

* * *

మాలతి, రఘు లిద్దరూ కాలేజీలో చదివే రోజుల్లో ప్రేమించుకున్నారు.ఒకే జీవితాన్ని యిద్దరూ కడవరకూ పంచుకోవాలని ఆశపడ్డారు. కాని, రఘు నాన్న మాలతి వంటి కట్నం యిచ్చుకోలేని అమ్మాయిని తన కోడలిగా అంగీకరించక, బాగా కట్నం తేగలిగిన రాధ అనే గొప్పింటి ఆడపడుచుని రఘుకి కట్టబెట్టాడు.

తాను ప్రాణపదంగా ప్రేమించి, ప్రేమించబడి, మదిలో ఎన్నో ఆశలు కల్పించుకొని, ప్రియునితో ఎన్నో మధులోకాలు స్వప్నాలలోకని, మురిసిపోయిన మాలతిహృదయం రఘు పెళ్ళివార్తవినగానే పెనుగాలికి ఊగిన లతలా విలవిలలాడింది. జీవితమే వ్యర్థం అనుకొంది.

రఘు జ్ఞాపకాలతో దినం దినం దిగులు నిండిన మాలతికి, తను ఫస్టు క్లాసులో ప్యాసయ్యానన్నది కొంత తృప్తి నిచ్చింది. ఆ తృప్తే, ఆమె జీవితాన్ని మరో మలుపులో త్రిప్పిందేమో! అందుకే తల్లి దండ్రులు తనకి పెళ్ళి చేస్తామంటే, తనకిప్పుడు పెళ్ళాడే ఉద్దేశ్యం లేదని, ఎమ్. ఎ. చదువుతానని నిర్భయంగా చెప్పింది. 'అదేమిటే తల్లీ అని' తల్లి మొత్తుకుంది. అన్నయ్య అభినందిస్తూ, చదవమని ప్రోత్సహించాడు. తండ్రి కూడా కూతురి నిర్ణయానికి ఎదురు చెప్పలేదు. పైగా గర్వించాడతను.

రెండేళ్ళు గడిచాయి. మాలతి ఎమ్. ఏ. ప్యాసయ్యింది. కానీ.... సాఫీగా వెళ్ళ

# కొత్త

—పి. ఎల్. చూడామణి

"న్యూ ఇయర్" వచ్చింది.
ఆనందం తెచ్చింది.
'పాత'ను మరిచి
'కొత్త'కేసి చూస్తున్న అందరిలోను
ఏదో ఆశ. మరేదో నమ్మకం దోగాడుతున్నాయి!
'ఈ కొత్తసంవత్సరంలోనైనా
తమ తమ ఆశలు, ఆశయాలు నేరవేరుతాయని.
దినం, దినం దిగజారుతున్న ఆశకి
అనుక్షణం ఊపిరిపోస్తూ,
కొత్తలో ఆశాజనకమైన భావిని
అవలోకిస్తున్నాడు నిరుద్యోగి,
ఈ ఏడైనా పిల్లకి పెళ్ళవుతుందని.
ఆడపిల్లతండ్రి అచంచల విశ్వాసం
ఈసారి 'ప్రమోషన్' తప్పదని
చిన్నపాటి అధికారి ప్రగాఢ నమ్మిక,
ఇది తన నల్లబజారుకి పునాదీ,
లాభార్జనకు ఉగాదీ
అని, ఆనందిస్తున్నాడు వ్యాపారి
ప్రతిపౌరుడూ పాతలోని రోతను విస్మరించి,
కొత్తలోని వింతకోసం తహతహలాడుతున్నాడు
తరాలు చూసి,
తలపండిన తాతఒకడు
ఈ తమాషాచూసి,
తాత్వికంగా నవ్వుకున్నాడు-
"ఈ కొత్తసంవత్సరం
మరికొంతమంది
భద్రతలేని పట్టాతో.
నిరుద్యోగుల జాబితాలో
'జాయిన్' అవుతారనీ.
సంవత్సరం మారినంతమాత్రాన
స్వయంవరం సాగదనీ,
'ప్రమోషన్లు' పైపై మాటలనీ,
కొత్త పాతకులతోపాటు
కొత్తకోతలు, ఉత్త 'స్లోగన్లు'
కూడా పెరుగుతాయనీ
మరచిన గొర్రెమంద ప్రజ
కలకాలమూ కసాయినే నమ్ముతుంది.
వెదికిన కొత్త కొంచెం పాతపడిపోయినా,
మళ్ళీ ఏదో కొత్తకోసం
కొత్తఆశలతో, కోటికోర్కెలతో
ఎదురుతెన్నులు చూచేమానవాళి
ఎప్పుడూ కొత్తగానే ఉంటారుమరి
తాతమదిలోమెదిలిన భావం
సంవత్సరాల అనుభవం :
జీవితాన్ని జీర్ణించుకున్న సారాంశం!

---

బుస్తున్న జీవితాలతో ఆడుకోవడం విధికి చాలా సరదా. అందుకే విధి చేసిన వికటాట్టహాసానికి మాలతి అన్నయ్య నిండు ప్రాణం రైలు ప్రమాదంలో బలియైనది. అతని మరణం ఆ యింటిల్లి పాదినీ దుఃఖ సాగరంలో ముంచింది. తమని మట్టి చేస్తాడనుకున్న పెద్ద కొడుకు మరణం - తమకన్న ముందే, ఎక్కడో దూరంగా, దిక్కు లేని చోట, ఘోరంగా జరగడం, ఆ తలి దండ్రులకి భరించరాని దయ్యింది. యిక మాలతి సరేసరి. కేవలం అన్నయ్యగానే కాక, ఒక స్నేహితుడిగా, తన అభిప్రాయాలకి తగినంత ప్రోత్సాహమిచ్చే ఒక్క అనుబంధము దూరమవడం తట్టుకోలేకపోయింది యిక "అన్నయ్యా! అని ఎవరిని పిలవాలా" అని విలవిల లాడాయి. యిద్దరి తమ్ముళ్ల మనసులు. కాని. కాలం ఎవరికోసమూ ఆగదు. కొడుకు మరణాన్ని కొద్ది కొద్దిగా మరచి పోతున్న వారికి, యిక సంసారం ఎలా గడుస్తుందా, పిల్లల చదువులు ఎలా సాగుతాయా, కూతురు పెళ్ళి ఎలా? అనే సమస్యలు చుట్టు ముట్టాయి. చుక్కాని లేని తమ జీవిత నావకి తానే చుక్కానిగా నిలబడడం, పెద్దకూతురుగా, తన కనీస ధర్మమని నిశ్చయించి, కొద్ది కష్టంతో లెక్చరర్ ఉద్యోగం సంపాదించ గలిగింది మాలతి. పెళ్ళిచేసుకొని, అత్తారింట్లో వుండాల్సిన ఆడ పిల్ల ఉద్యోగం చేయడం బాధగావున్నా పైకి ఏమీ అనలేక మూగ బోయారు. తల్లి దండ్రులు.

* * *

చాలా కాలం తర్వాత, తనను వెదుక్కుంటూ వచ్చిన రఘుని తలచుకుంటూ, నీరసంగా వచ్చిన మాలతి తన గదిలో మంచం మీద కూల బడింది. తల్లి సుందరమ్మ కాఫీ తెస్తూ, అదోలా వున్న కూతుర్ని చూసి, ఏమ్మా: అలా వున్నావ్. అని వంటి మీద చేయి వేసి చూచింది. మాతృ మూర్తి చల్లని హస్తం, ప్రేమతో తనను స్పృశించగానే ఉలిక్కి పడి 'అబ్బే' కొంచెం తలనొప్పిగా వుందేనూ" అని కాఫీ త్రాగేసి, కప్పును తల్లి చేతులో పెట్టింది. తల్లి వెళ్ళిపోయిన తర్వాత. మంచం మీద వెల్లకిలా పడుకొని ఆలోచించ సాగింది.

"ఊఁ రఘూ : ఎంత ధైర్యం : నీ అవసరానికి నేనిప్పుడు గుర్తుకు వచ్చానా? అప్పుడేమయింది యీ ప్రేమ? అమృతం నింపుకున్న గుండెలో గుప్పెడు విషం గుమ్మరించి వెళ్ళావే : అదెలా మరచి పోతాననుకుంటున్నావ్. పెళ్ళి .... అది జరిగేపనేనా! అదీ నీతోనా? ఊఁ హూఁ వీల్లేదూ. అసలు పెళ్ళి అనే రెండక్షరాలు తన జీవిత నిఘంటువులో తావు లేదు. అవును రేపు చెప్పేయాలి .... తన నిర్ణయం యిలా ఆలోచిస్తున్న మాలతికి అంతరాత్మ అడ్డు తగిలింది.

"పిచ్చిదానా! ఎందు కలా ఆవేశంగా అంగలారుస్తావ్? కొంచెం శాంతంగా ఆలోచించు. నీ కుటుంబానికి ఆదుకొని నువ్వేం బాగుపడుతున్నావ్ ... సుఖపడుతున్నావ్! నీకు మాత్రం కోరికల్లేవా? నీకంటూ ఓ సంసారం, పిల్లలూ, భర్తా వుండాలనిలేదా: ఆనాడేదో తండ్రి మాటకి ఎదురు చెప్పలేని రఘుకు నీపై ప్రేమ లేదనుకోకు. యిప్పుడు తనకై తను మనస్ఫూర్తిగా యిష్ట పడుతూ వచ్చిన వ్యక్తి అతను. అతనికి అవసరమే అనుకుంటే లోకం మీద ఎందరు కన్యలు లేరు? కాని ప్రత్యేకంగా నిన్నే వెదుక్కుంటూ వచ్చాడే! మరి అది నీపై ప్రేమ గాక యింకేమిటి? పిచ్చిగా ఆలోచించి

మహారాణి దర్జా చాలదన్నుకోకు" అని హెచ్చరించింది.

"ఛీ! యిదేం ఆలోచన?.... ఒకవేళ నీవు రఘును పెళ్ళాడితే, రేపొద్దున నీ తమ్ముళ్ళ గతి ఏమవుతుందో ఆలోచించావా? అర్ధ చదువులో వారిని ఆపి, బికారుల కమ్మంటావా?"

అలా ఎందుకవుతుంది, ఆ తర్వాత కూడా వారిని ఆదుకోవచ్చుగా!

ఏమో ఎవరు చెప్పగలరు! తర్వాత రఘు మారవచ్చు. ఇటు భర్తని ఎదిరించలేక, అటు తనవారిని చేరదీయలేక, రెంటికీ మధ్య అడకత్తెరలో పోకమాదిరి నలగాలే తప్ప, ప్రయోజనముండదు. ఇంకో విషయం చెప్పాలంటే, తనదంటూ ఓ సంసారం మొదలయ్యాక తన హృదయంలోనే "తనది" అని స్వార్థచింతన మొదలవుతుంది — ఆ క్షణంలోనే! అది జనించినప్పుడు తనకి ఎదుటివారిపై గుర్తింపు రాక, లేక తనసంసారమూ, భవిష్యత్తును గురించే ఆలోచిస్తారే తప్ప, మరి ఏ విషయాన్ని గూర్చి ఆలోచించడు మానవుడు. అది మానవ నైజం." అంటూ హెచ్చరించింది మనసు.

ఈ రకపు హెచ్చరింపుకి అదిరిపోయి, తన దృష్టిని తమ్ముళ్ళ ఫొటోపై నిల్పింది మాలతి. అమాయకంగా నవ్వుతున్న ఆ కళ్ళు, తననే దీనత్వంగా గుచ్చిగుచ్చిచూస్తున్నట్లనిపించింది. చిరునవ్వును దాచుకొన్న పెదవులు "అక్కా! మమ్మల్ని అన్యాయం చేస్తావా" అన్నట్లు, కదులుతున్నట్లనిపించింది. ఇక దాన్ని చూడలేక పోయింది. అర్థంకాని ఆలోచనలతో, అంతంకాని సమస్యలతో వేగిపోతూ చివరకి నిజంగానే తల నొప్పి తెచ్చుకొంది మాలతి.

మర్నాడుదయం తన గదిలో కూర్చొని ఏదో పుస్తకం తిరగేస్తున్న మాలతి, బయట అడుగుల సవ్వడివిని తలెత్తి చూచింది. తమ్ముళ్లిద్దరూ చెరొక పేకెట్ చేతబుచ్చుకొని లోనికి వస్తూ కనిపించారు. "ఏమిటిరా అది" అని లేవబోయిన మాలతిని "లేవకక్కా" అని వారించి, యిద్దరూ తమ తమ చేతిలోని పేకెట్లు ఆమె చేతిలో వుంచి వంగి కాళ్ళకు నమస్కరించారు. వారి చర్యలు అర్థంకాని మాలతి "యిదేమిట్రా" అంది కళ్లల్లో నీళ్ళు సుడులు తిరుగుతుండగా!

"ఈవేళ నీ పుట్టిన రోజు కదక్కా" అన్నారిద్దరూ

"అందుకని నాకుబహుమతులిస్తారా! పిచ్చి నాన్నల్లారా మీరు బాగా చదువుకొని, ఫస్టులో ప్యాసయిన నాడే యీ అక్కకి నిజమైన పుట్టినరోజు బాబూ! అది ఒక్కటే చాలు నాజీవితానికి — యింకే మీ అవసరంలేదు" అంది తమ్ముళ్ల వైపు అప్యాయంగా చూస్తూ.

"మా కోసం యింత కష్టపడుతున్న నీ ఆశ నిరాశ చేయమక్కా! నిజంగా నీవు మా పాలిటి దేవతవు" చంటి పిల్లల్లా అంటున్న తమ్ముళ్ల అభిమానానికి మరింత మురిసి పోయిందా — హృదయం.

* * *

దూరంగా నడిచి వస్తున్న మాలతినిచూచి రఘు హృదయం పులకించింది. నిరాడంబరంగా నడిచి వస్తున్న మాలతి, సాయంత్రపు లేఎండలో, అతని కళ్లకు వనదేవతలా కన్పించింది. "ఈ సౌందర్యరాశిని తను చేతులారా దూరం చేసుకున్నాడు? ఇప్పుడు ఆమె తనని అంగీకరిస్తుందా" అని తొందరపడుతున్న మనసుతో రఘు, తనకు దగ్గరగా వచ్చిన మాలతిని చూచి, పలకరింపుగా నవ్వాడు. ఆ నవ్వు, ఆమె గుండెలో కారు చిచ్చుగా దూసుకుపోయింది. హృదయం భారమయినట్లనిపించింది. తను ఏదైనా చెప్పాలి — అంగీకారమా? అనంగీకారమా? ఆ రెంటి మధ్య ఆమె హృదయం ఓ క్షణం ఊగింది. అయినా హృదయాన్ని చిక్కబట్టుకొని, అతని చిర్నవ్వుకి, తన చిరునవ్వు తోడుపరచి, అతనికి కొంచెం ఎడంగా బెంచీపై కూర్చొంది. ఆమెచిర్నవ్వు రఘుకి పూర్తి బలాన్ని చేకూర్చింది—వెంటనే ఆమె వైపు చూస్తూ, "ఆలోచించావా?" అన్నాడు.

మాలతి మాట్లాడలేదు మొహం దించుకొంది

"మౌనం అంగీకారమని అనుకోనా?" మెల్లగా తన వ్రేళ్ళతో, ఆమె చుబుకాన్ని పైకెత్తాడు.

మాలతి అతని చేతిని మెల్లగా అవతలకి నెట్టేసి, "క్షమించురఘూ! నేను పెళ్ళంటూ చేసుకొని, నా స్వసుఖం కోసం, నా కుటుంబాన్ని దూరం చేసుకోలేను .... నన్నే నమ్ముకొని వున్న నా తమ్ముళ్ళ భవిష్యత్తుని నాశనం చేయలేను...." యింకా ఏమో చెప్పబోతున్న ఆమెను. రఘుమధ్యలోఆపి,

"అవన్నీ ఆలోచించాను మాలతీ! ఈ మన పెళ్ళి, నిన్ను మీవారినుండి దూరం చేయడం కాని, మీ తమ్ముళ్ళ చదువుకి ఆటంకం గానీ, కలుగనీయదు." అన్నాడు నచ్చచెప్పే ధోరణిలో.

మాలతి ఆలోచిస్తోంది- తన కుటుంబాన్ని ఆదుకుంటా నంటున్నాడు. తనను ప్రేమిస్తున్నాడు. ఇంతకన్న ఏంకావాలి. తను సుఖంగా కాలం గడపొచ్చు. కాని ఇన్నాళ్లా తన యీ నిరీక్షణ, జీవితానికి ఎదురీత.... అన్నీ నిష్ప్రయోజనమా!

"రఘూ! నిన్ను ఎలా కృతజ్ఞతలు తెల్పుకోవాలో అర్థం కావటంలేదు. నిజంగా నేను చాలా అదృష్టవంతురాల్ని. కాని.... ఇంతలా ప్రేమిస్తున్న నిన్ను ఇంకోవిషయం చెప్పాలి, నేను విశాఖపట్నంలో చదివే రోజుల్లో గోపాలంతో పరిచయ మయింది. కాని మా పరిచయం అంతటితో ఆగలేదు. అది కాస్తా ప్రేమగా మారింది. గోపాలం ప్రేమలో, అతని సాన్నిధ్యంలో ఆనందంగా గడిచిపోతున్న సమయంలో, విధి మరోసారి నన్ను వంచించింది. ఫలితం కారు ఆక్సిడెంటులో గోపాలం పోయాడు రఘూ!.... అతని ప్రేమ చిహ్నాన్ని కడుపులో వదిలి మరీ పోయాడు. అతడు పోయిన కొన్నాళ్ళకి బాబు పుట్టాడు. వాడికిప్పుడు రెండేళ్ళు. కాన్వెంట్‌లో చేర్పించాను. నీకు యీ విషయం ముందే చెప్పడం మంచిదని చెబుతున్నాను. నీ కభ్యంతరం లేకపోతే బాబుని కూడా మన దగ్గరికి తెచ్చుకుందాం."

రఘు ముఖం కళావిహీనమైంది. తల దిమ్ముగా వున్నట్లనిపించింది! పైకి నిర్మలంగా కనిపిస్తున్న మాలతి వెనుక యింత కథ వుందా! వారెవరికో పుట్టిన వారిని తను పెంచడమా! యిది జరిగేపనా! నలుగురూ వింటే ఏమనుకుంటారు? తన మనస్సుకి కూడా నచ్చొద్దూ! రఘు కళ్ళకిపుడు మాలతి వనదేవతలా కన్పించడం లేదు. గంట క్రితం మాలతినే కోరిన అతని ప్రతిఅణువూ, యిది విన్నతరువాత, ఆమె ఉనికినే భరించలేక పోతున్నాయి.

"మాలతీ! యింత జరిగాక ... మన కలయిక కుదరదు. నన్ను మన్నించిపో...." అని కాస్త పైకి అడుగేయబోయాడు

"ఆగు రఘూ! నా చివరి మాటవిని మరీపో .... నన్ను యింతగా ప్రేమించావన్నావే...ఏం....యిపుడు నేను చెప్పిన కథ వినగానే ఆ ప్రేమ ఏమయింది."

"కథా" ఆశ్చర్యపోయాడు.

"అవును. యింకోసారి మోసపోకుండా కల్పించిన కథ, నిజానికి గోపాలం లేడూ — బాబూ లేడు. నీ కెంతటి విశాల హృదయముందో చూడాలనుకున్నాను — చూశాను. నీ అవసరానికి, సౌఖ్యానికి నన్ను వాడుకోవాలని చూశావ్, కాని, నేనంత అవివేకినికాదు రఘూ! ఒక నాడు ప్రేమ అనే మైకంలో మనసారా ప్రేమించి, నీవు చేసిన అన్యాయానికి బదులుగా పెళ్లే మానుకొని, మోడులా జీవించిన నాకు — యిక మిగిలింది ఒకటే ... అదే నా తమ్ముడు భవిష్యత్తు. వారి భవిష్యత్తయినా వెలుగులా పయనించాలని నా ఆశ.... ఆ ఆశతో నే ముందుకు పోతాను, యింక వస్తాను .... గుడ్ బై ..." అని చర చరా ఆ తావు వీడి పోయిందామె.

అలా వెళ్ళిపోతున్న మాలతిని చూస్తూ అలాగే చూస్తూ వుండిపోయాడు రఘు.